ప్రకాశం జిల్లా తేది:23.02.2024

పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

సమయ పాలనతో బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్పీ గారు

నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన పేదలకు ఒంగోలు నగరంలోని మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న లే ఔట్ లలో ఇళ్ల పట్టాల పంపిణీకి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు ఒంగోలు,యన్.అగ్రహారం విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ ఏరియా వద్ద గుంటూరు రేంజ్ *IGP* శ్రీ పాలరాజు,*IPS*.,గారు మరియు జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర రెడ్డి గారు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తదుపరి పైలాన్ మరియు సభ ప్రసంగం అనంతరం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు గారు పాల్గొని తిరిగి బయలుదేరారు. ముందుగా జిల్లా ఎస్పీ గారు ముఖ్యమంత్రి గారి హెలికాప్టరు దిగేందుకు ప్రత్యేకంగా నిర్మించిన హెలిప్యాడ్ ఏరియా వద్ద భద్రతా ఏర్పాట్లను, పార్కింగ్ ప్రాంతాలను, *CM* కాన్వాయ్ కి సంబంధించి మార్గమును, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ ఉన్న బారికేడ్లను, పైలాన్, సభ ప్రాంగణం గ్యాలరీ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియజేసినారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని ప్రజలకు కానీ ట్రాఫిక్ కానీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు విజయవంతంగా నిర్వహించడమైనదని ఎస్పీ గారు పేర్కొన్నారు.

పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ధన్యవాదాలు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.


412


412






శుభమస్తు
షాపింగ్‌మాల్
ఒంగోలు
లేకుండా

